మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం
31 ఆగస్టు 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఎకరాకు ఇరవై ఐదు లక్షల పరిహారం అందించాలి.

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, భూ నిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ.
- కామేపల్లి లో భూ నిర్వాసితుల సదస్సు, భారీ ప్రదర్శన.

కామేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి:

సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు ఎకరాకు 25 లక్షల రూపాయల పరిహారం అందించాలని, భూమి కోల్పోయిన ప్రతి రైతుకు రికార్డులతో సంబంధం లేకుండా పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, భూనిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ అన్నారు. ఆదివారం కామేపల్లి మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సదస్సు అనంతరం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ మాట్లాడుతూ 2017లో భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇచ్చి భూ సర్వే చేసి 2020లోనే అవార్డు ప్రకటించి డబ్బులు మాత్రం రైతుల బ్యాంక్ అకౌంట్లకు 2026లో జమ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఈ కాలంలో రెండు సార్లు భూమి ధరలు సవరించి పెంపుదల చేసిందని ప్రభుత్వం పెంచిన ధరలు బహిరంగ మార్కెట్ విలువ పరిగణలోకి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని, ఎకరాకు 25 లక్షలు తక్కువ కాకుండా పరిహారం అందించడంతో పాటు సాగు భూములకు దారులు కల్పించడం, సాగునీటి వనరులను సమకూర్చటం చేయాలని

డిమాండ్ చేశారు.
2020 అవార్డు ప్రకారం ఎకరాకు పది లక్షల 50 వేల రూపాయలు రైతుల బ్యాంక్ ఎకౌంట్ల కు ప్రభుత్వం పరిహారం సమస్య చేస్తుందని అవార్డు రద్దుచేసి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం తిరిగి అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాల నుంచి సాగుభూములు రైతుల యాజమాన్యం హక్కులు కోల్పోవడంతో రైతుబంధు, రైతు భరోసా,పంట రుణమాఫీ లాంటి పథకాలు కూడా వర్తించక రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విడుదల చేసిన రైతుబంధు,రైతు భరోసా, రుణమాఫీ డబ్బులు కూడా భూనిర్వాసితులకు అందించాలని డిమాండ్ చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ తమ సాగు భూముల్లో ఉన్న సర్వే సరిహద్దు రాళ్లకు ప్రస్తుతం కాలువ డిజైన్ తీసే దానికి వ్యత్యాసం ఉందని అవార్డు ప్రకటించిన భూమి కంటే ఎక్కువ భూమి కాలవల త్రవ్వకం కింద పోయే అవకాశం ఉందన్నారు. అనేక గ్రామాల్లో గిరిజన పేదలు సాగు చేసుకున్న పోడు భూములకు ఇంకా పరిహారం అందలేదని సదస్సులో మాట్లాడారు. సాగు భూముల్లో ఉన్న బావి, బోర్లు, మోటర్లు పైపులైన్లకు , తోటలకు సరైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులతండ సర్పంచ్ రెడ్డి, షరీఫ్,సామ రాంరెడ్డి , బాదా వత్ శ్రీనివాస్, రమేష్, హరజ, సింగం వెంకన్న, కళావతి, జట్ల వీరయ్య తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి దుబాకుల శ్రీనివాస్ యాదవ్

- పదవీ విరమణ అభినందన సభలో
- జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు, షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య.

కామేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి:

30 సంవత్సరాల పాటు ఎంతో క్రమశిక్షణతో, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవడమే కాకుండా సామాజిక కార్యక్రమాలలో కూడా పాలుపంచుకున్న వ్యక్తి దుబాకుల శ్రీనివాస్ యాదవ్ అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్,తోటకూరి శివయ్య పేర్కొన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా గార్లలో దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పదవీ విరమణ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిగతంగా తనకు ఎంతో ముఖ్యులని, దుబాకుల టీచర్ గా రాకముందు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం తిరిగి పాలేరు నుండి వాజేడు వెంకటాపురం వరకు తిరిగి గొర్రెల సంఘాలు ఏర్పాటు చేశామని, డిసిసిబి డైరెక్టర్ గా కూడా గతంలో పని చేశారని, ముఖ్యంగా ఆయనకు శత్రువులంటూ ఎవరు లేరని, ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారని కొనియాడారు.ప్రస్తుతం వారు చేసిన పదవికి విరమణ గాని వారు చేయబోయే కార్యక్రమాలకు విశ్రాంతి లేదని. కాకపోతే ఇన్నాళ్లు గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారని, రాబోయే రోజులలో పాత్ర మాత్రమే మారుతుందని మిగతాదంతా సేమ్ టు సేమ్ అని, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని మనసారా ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు అభినందించారు. ఈ సందర్భంగా దుబాకుల శ్రీనివాస్ – సుభాషిణి దంపతులను పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య,చంద్రకాని గట్టయ్య, డాక్టర్ చంద్రకాని గురు, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

నేత్రదానంతో మరొకరికి చూపునివ్వవచ్చు.

- వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో 41వ నేత్రదాన వారోత్సవాలు.

ఖమ్మం ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి:

నగరంలోని ప్రముఖ కంటి వైద్యశాల వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో 41వ నేత్రదాన వారోత్సవాలను ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం విలేకరుల సమావేశం మరియు నేత్రదాన అవగాహన ర్యాలీని ఘనంగా చేపట్టింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆస్పత్రి వైద్య బృందం, మేనేజర్లు మరియు సిబ్బందితో కలిసి మేయర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొని, నేత్రదానం యొక్క విశిష్టతను, సమాజంలో దాని ఆవశ్యకతను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. మరణానంతరం చేసే నేత్రదానం ద్వారా అంధకారంలో ఉన్న ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి నేత్రదాన అవగాహన ప్రచారాన్ని విజయవంతం చేసిన నగర మేయర్ కి వాసన్ ఐ కేర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత రవిచంద్ర.

- మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర భరోసా.

ఖమ్మం ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి:

ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసిన చురుకైన నాయకుడు అని, ఖమ్మం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారని రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, మైనార్టీ సామాజిక వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, పార్టీ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందేలా తన వంతు కృషి చేస్తానని రవిచంద్ర భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి, ముఖ్యంగా పిల్లలకు ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచిస్తూ, వారు ఏమాత్రం మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ కార్పొరేటర్ మక్బుల్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, సద్దాం, ఫిరోజ్, మహమ్మద్ రఫీ, షారుక్ అర్ఫత్, మునఫ్, బురహాన్, ఆసిఫ్, హిజార్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి బిజెపి కార్యాలయంలో తిలకించిన 'మన్ కీ బాత్' పార్టీలోకి నేలకొండపల్లి యువతి చేరిక.

నేలకొండపల్లి ఆగస్టు 30 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం నేలకొండపల్లి గ్రామానికి చెందిన తుపాకుల సంజన బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ప్రసంగం దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని, దేశాభివృద్ధికి మరియు సామాజిక మార్పుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతోందని తెలిపారు. ప్రధాని మోదీ పరిపాలన, బిజెపి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామీణ ప్రాంతాల్లో యువత, మహిళలు పెద్ద ఎత్తున పార్టీ వైపు వస్తున్నారని పేర్కొన్నారు తుపాకుల సంజన పార్టీలో చేరడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో నేలకొండపల్లి మండలంలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్ మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి జెల్లా సురేష్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కందరబోయిన గోపి, తుపాకుల సంజన ఏం ఉదయ్ వివిధ మోర్చాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాసిత్ నగర్ లో అధ్వానం గా మారిన రోడ్డు.

- మరమ్మతులను వెంటనే చేపట్టాలి.
- సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను డిమాండ్.

కామేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి:

కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామం లో ప్రధాన రహదారి బురద మయంగా అధ్వానంగా మారటంతో ప్రజలు,రైతులు నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ రహదారి లో మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం ఆ రోడ్డును గ్రామ ప్రజల కోరిక మేరకు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ప్రధాన రహదారి మొత్తం బురద మయంగా మారటంతో పాటు అడుగు అడుగున గుంటలు ఏర్పడటంతో ఈ గ్రామ ప్రజలు, విద్యార్థులు రైతులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ రోడ్డు కు మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని దానికి వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

చెన్నారంలో ఘనంగా మడేలయ్య జాతర.. బోనాలతో పోటెత్తిన మహిళా భక్తులు.

నేలకొండపల్లి ఆగస్టు 30 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో ఇలవేల్పు మడేలయ్య స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతరకు భక్తులు భారీగా తరలిరావడంతో గ్రామమంతా జాతర వాతావరణం నెలకొంది.డిజే, కోలాటాలతో హోరెత్తిన గ్రామం:ఉదయం నుండి మడేలయ్య ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. మంగళ వాయిద్యాలు, డిజే చప్పుళ్ల నడుమ, యువకులు కోలాటాలు వేస్తూ ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా చిన్నారులు, యువకులు చేసిన కోలాట నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

మహిళల బోనాలతో అమ్మవారికి నీరాజనం:

ఈ ఉత్సవాల్లో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తలపై బోనాలు ఎత్తుకుని, సంప్రదాయ దుస్తుల్లో బోనమెత్తిన మహిళలు ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని మడేలయ్య స్వామిని వేడుకున్నారు. మహిళలు బోనాలతో బారులు తీరడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో చెన్నారం రజక సంఘం పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

నిశ్చయతాంబూలాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్.

దమ్మపేట ఆగస్టు 30 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు: దమ్మపేట మండల కేంద్రంలో వినాయక ఫంక్షన్ హాల్ నందు మొద్దులగూడెం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావు రఘు పావని దంపతుల కుమార్తె హస్యుత నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు రావు, గంగాధర్ రావు, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో మిర్చి నారు నూతన సాగు పద్ధతుల కనుగుణంగా హనుమాన్ నర్సరీ ఏర్పాటు.

కారేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి: నూతన సాగు పద్ధతులకు అనుగుణంగా రైతులకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన మిర్చి నారు అందించడమే లక్ష్యంగా ఏర్పాటుచేసిన నర్సరీ నేడు రైతులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. వాతావరణ ప్రతికూల పరిస్థితులలో మిర్చి నారు పెంపకం ఇబ్బందికరంగా మారడంతో నూతన టెక్నాలజీ తో ఏర్పాటుచేసే నర్సరీల పట్ల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఆధునిక పద్ధతుల్లో మేలైన విత్తనాలతో నాణ్యమైన మిర్చి నారును సిద్ధం చేస్తూ రైతులకు అందగానిలుస్తోంది కారెపల్లిలోని శ్రీ నాగ హనుమాన్ నర్సరీ. కారేపల్లి నుంచి గేట్ కారేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన నాలుగెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ నర్సరీ గత ఐదేళ్లుగా మిర్చి రైతులకు నాణ్యమైన నారును రైతుల మన్ననను చూడ కోరుతుంది.ఐదేళ్ల క్రితం ఈ ప్రాంతంలో మిర్చి నర్సరీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు నారు కోసం ఇతర రాష్ట్రాలు, దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రవాణా ఖర్చులతో పాటు సమయం వృథా అయ్యేది. దూర ప్రాంతాల నుంచి నారు తీసుకొచ్చే సమయంలో కొంతమేర మిర్చి నారు కు నష్టం జరుగుతుండడంతో పొలాల్లో నాటిన అనంతరం ఆశించిన స్థాయిలో మొక్కలు ఎదగకపోవడం, దిగుబడులు తగ్గడం వంటి సమస్యలను రైతులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యలను స్వయంగా గమనించినఆదర్శ రైతు చెరుకుమల్ల రామారావు, తన బంధువు దిరిశాల శ్యాంసుందర్రావు లు సంయుక్తంగా రైతులకు స్థానికంగానే నాణ్యమైన మిర్చి నారు అందించాలనే ఉద్దేశంతో శ్రీ నాగ హనుమాన్ నర్సరీని ఏర్పాటు చేశారు. రైతులే ఎంచుకున్న విత్తనాలతో నారు ఈ నర్సరీ ప్రత్యేకత ఏమిటంటే రైతులు తమకు నచ్చిన మిర్చి విత్తనాలను స్వయంగా అందజేసి, వాటితో నారును పెంచించుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటికే సుమారు వంద మంది రైతులు తమకు నచ్చిన విత్తనాలను నర్సరీ నిర్వాహకులకు అందజేసి, నారును పెంచించుకుంటున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన మొక్కలు అందుబాటులోకి రావడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

శివాలయ అభివృద్ధి పనులకు బెల్ డీజిఎం చేయూత.

కారేపల్లి,ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి: ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న శివాలయం ముందు భాగంలో కురుస్తుండడంతో పూజలు చేసుకునేందుకు భక్తులకు జరుగుతున్న ఇబ్బందులను గమనించిన సింగరేణి మండల వాసి బెల్ కంపెనీ డిప్యూటీ మేనేజర్ అభివృద్ధి పనులకు తన వంతు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల పురాతన శివాలయం అభివృద్ధికి ప్రముఖ బెల్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) గుగులోత్ రవి శ్రీకారం చుట్టారు.గర్భగుడికి ఆనుకుని ఉన్న మండపం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఆలయ నిర్వహణ కమిటీ రవి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ఆదివారం ఆలయాన్ని సందర్శించిన రవి 12 పిల్లర్లను నిర్మించి త్వరలోనే మండప నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ ఎర్ర నరసింహారావు, కమిటీ సభ్యుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాదారం లో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం.

కారేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి: సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో మిషన్ వాక్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా ప్రముఖ వ్యాయామ వైద్యుడు బాధావత్ రవి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు కొనసాగింది.శిబిరంలో కంటి వైద్య నిపుణులు బాదావత్ రఘునందన్ అత్యాధునిక కంప్యూటర్ యంత్రాల ద్వారా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి పొరలు, కంటిపై దురమాంసం వంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బీసీఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం..

- ఏజెన్సీలో నెలనెలా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ప్రశంసనీయం.
- నెలనెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సర్పంచ్.

భద్రాచలం ఆగస్టు 30 మన మీ వార్త: ఏజెన్సీ ప్రాంత ప్రజలకు బీసీఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. బండారు చంద్రరావు పేరుతో ఏర్పాటు చేసిన బీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. కరోనా సమయంలో 75 రోజుల పాటు ఐసోలేషన్ సెంటర్ నిర్వహించి వందలాది మంది బాధితులకు అండగా నిలవడం గొప్ప సేవ అని కొనియాడారు. ప్రస్తుతం బీపీ, షుగర్ బాధితులకు పరీక్షలు నిర్వహించి కేవలం రూ.100కే నెలకు సరిపడా మందులు అందించడం అభినందనీయమన్నారు.

కరోనా సమయంలో విశేష సేవలు.

బండారు రవికుమార్ సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

కరోనా రెండో దశలో బీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ తెలిపారు. కరోనా మృతులకు అంత్యక్రియలు నిర్వహించడంతో పాటు హెల్ప్ సెంటర్ ద్వారా బాధితులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. కరోనా ఐసోలేషన్ సెంటర్ కి భద్రాచలం వైద్యులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.

రూ.100కే మందులు అందించడం గొప్ప కార్యక్రమం భద్రాచలం సర్పంచ్ పూనేం కృష్ణదొర మాట్లాడుతూ.. ఏజెన్సీ కేంద్రంలో బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి నెలా వైద్య సేవలు అందించడం అభినందనీయ మన్నారు. కార్యక్రమానికి గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. వైద్యులు స్వచ్ఛందంగా సేవలందించడం భద్రాచలం ప్రాంతానికి గర్వకారణమన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో సేవలు: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

జిల్లావ్యాప్తంగా అమరవీరుల పేరుతో ట్రస్టులు ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. భద్రాచలంలో బీసీఆర్ ట్రస్ట్ ద్వారా కరోనా కాలం నుంచి నిరంతర సేవలు కొనసాగుతున్నాయని, ప్రతి నెల చివరి ఆదివారం వైద్య శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని చెప్పారు. శిబిరానికి లభించిన స్పందన తమపై మరింత బాధ్యత పెంచిందన్నారు. దుమ్ముగూడెంలో వైఎస్ఆర్ ట్రస్ట్ పేరుతో సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాలను సైతం విస్తృత పరుస్తామని మచ్చ స్పష్టం చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. బీపీ, షుగర్ వ్యాధులను ఆర్థిక కారణాలతో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఖరీదైన మందులను రూ.100కే, విలువైన వైద్య పరీక్షలను కేవలం రూ.30కే అందించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఎలమంచి రవికుమార్, సీపీఐ (ఎం) సీనియర్ నాయకుడు జీఎస్ శంకర్రావు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నెల నెల బీపీ షుగర్ బాధితుల కోసం ప్రారంభించిన వైద్య శిబిరం నిరంతరాయంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన. 150 మందికి వైద్య పరీక్షలు. శిబిరంలో సుమారు 150 మంది బీపీ, షుగర్ బాధితులకు కేవలం 30 రూపాయలకే పరీక్షలు నిర్వహించి రూ.100కే నెలకు సరిపడా మందులు అందించారు. డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ తేజస్విని వైద్య సేవలు అందించారు.

సేవలందిస్తున్న వైద్యులకు ఘన సన్మానం.

బీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి తరం వైద్యులు డాక్టర్ బి.వి.సుబ్బరాజు, డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావులను సన్మానించారు. అదేవిధంగా నెల నెల ఉచిత వైద్య శిబిరానికి వైద్య సేవలు అందించిన డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ తేజస్విని, డాక్టర్ శ్రీకాంత్‌తో పాటు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిమి సోమశేఖర్‌ను సత్కరించారు. బీసీఆర్ ట్రస్ట్ భద్రాచలం కన్వీనర్ బండారు శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ట్రస్టుల కన్వీనర్ ఏజే రమేష్, ఎంబీ నర్సారెడ్డి, కారం పుల్లయ్య, గడ్డం స్వామి, ఎలమంచి వంశీకృష్ణ, సున్నం గంగా, ఎర్రం శెట్టి వెంకట్రామారావు, పారెల్లి సంతోష్‌కుమార్, డి.సీతాలక్ష్మి, కొలగాని రమేష్, ఎస్‌డీ ఫిరోజ్, నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు. మారుతి పారామెడికల్ విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందించారు.

పొలం గట్టున ఆత్మీయ పలకరింపు.

- శ్రమజీవుల చెంతకు చేరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

మధిర ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి: మండుటెండను సైతం లెక్కచేయకుండా రోజంతా పొలంలో చెమటోడ్చి పనిచేసిన ఆ శ్రమజీవులకు ఓ మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట శివారుల్లో కనిపించిన ఓ అరుదైన దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హంగూ ఆర్భాటాలకు దూరంగా, నేరుగా పంట పొలాల్లో కూలీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధమవుతూ క్యారేజీలు విప్పుకుంటున్న ఆడబిడ్డల మధ్యకు ఆయన ఓ సొంత అన్నలా అడుగులు వేశారు. హోదాను పక్కన పెట్టి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మీ ఇళ్లకు అందుతున్నాయా తల్లులారా అంటూ ఆప్యాయంగా పలకరించారు. అధికారపు హంగులు ఆర్భాటాలు లేకుండా వారితో ఆత్మీయత మాట్లాడారు. భట్టి విక్రమార్కను తమ మధ్య చూసిన ఆ మహిళల ముఖాల్లో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం తమ జీవితాల్లో వచ్చిన మార్పులను చెబుతూ వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంతోనే ఇంట్లో సంతోషంగా అన్నం వండుకుని తింటున్నాం మా పిల్లపాపలు కడుపునిండా అదే అన్నం తింటున్నారు అని చెప్పినప్పుడు వారి మాటల్లో కనిపించిన తృప్తి సంక్షేమ పథకాల అసలైన అర్థాన్ని కళ్లముందు నిలిపింది. కరెంటు బిల్లుల గురించి అడిగినప్పుడు మాకు రూపాయి బిల్లు కూడా రావడం లేదు సార్ ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోంది అని వారు చెప్పిన మాటల్లో ఎన్నాళ్లుగానో మోస్తున్న ఆర్థిక భారాన్ని దించుకున్న నిశ్చింత స్పష్టంగా కనిపించింది.ఇటీవల హైదరాబాద్‌కు కూలీ పనుల కోసం వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న ఆ మహిళలు ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఆనందంగా చెప్పారు. ప్రయాణ ఛార్జీల కోసం ఖర్చయ్యే డబ్బు మిగలడం తమ కుటుంబ అవసరాలకు ఎంతో ఆసరాగా మారిందని కృతజ్ఞతతో తెలిపారు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం అందిస్తున్న పథకాలు మా జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతున్నాయని శ్రమజీవులు ఆనందంగా చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, మీరు ఉచితంగా పొందుతున్న ప్రతి పథకానికి మీ తరఫున ఆర్థిక శాఖ ఆయా శాఖలకు క్రమం తప్పకుండా నిధులు చెల్లిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించడం ఆ అవసరాలను తీర్చడం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఈ ప్రజా ప్రభుత్వం అసలైన బాధ్యతని డిప్యూటీ సీఎం అన్నారు.

మంచినీటి ఎద్దడికి తక్షణ పరిష్కారం.. ప్రజాసమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే.

దమ్మపేట ఆగస్టు 30 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

దమ్మపేట మండలం, మొద్దులగూడెం ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా తాగునీటి ఎద్దడితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాని తెలుసుకున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ తక్షణమే స్పందించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేసే ఎమ్మెల్యే కాలనీకి తక్షణమే కొత్త బోర్వెల్ ను మంజూరు చేయించి, బోర్ వేయించి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు.

సమస్య చిన్నదైనా, పెద్దదైనా ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, వెంట వెంటనే పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న నాయకుడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి మొద్దులగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

గిరిజన సంప్రదాయాలను ప్రభుత్వాలు కొనసాగించాలి.

- భీక్య తండలో ఘనంగా తీజ్ వేడుకలు.
- మాజీ ప్రధాన కార్యదర్శి, అజ్మీర వీరన్న .

కారేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి: గిరిజన సంప్రదాయాలను గ్రామాల్లో ప్రభుత్వాలు కొనసాగించాలని గిరిజన నాయకుడు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న తెలిపారు ఆదివారం మండల పరిధిలోని భీక్య తండ గ్రామంలో ఘనంగా తీజ్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు గ్రామంలో అంగరంగ వైభవంగా తీజ్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన గిరిజన సంప్రదాయాలను గ్రామాలలో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎక్కువ శాతం గిరిజన ఓట్లతో గెలుస్తున్న పాలకులు గిరిజన పట్ల వివక్ష చూపిస్తున్నారని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు గ్రామంలో గిరిజన యువతులు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు.

తలసేమియా వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత.

- తలసేమియా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక.
- సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ.విజయ్‌బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్.

ఖమ్మం ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి:

తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా పనిచేయాలని, బాధిత చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఈ విజయ్‌బాబు మాట్లాడుతూ కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు. సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతం గా పిల్లల సంక్షేమం కోసం సేవలు అందించడం విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు.పిల్లలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియాచిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబుల్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తా ఎమ్మెల్యే జారె.

చంద్రుగొండ ఆగస్టు 30 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు: అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండ మండల కేంద్రంలో విశ్రాంత ఉపాధ్యాయుల కోసం నిర్మించిన కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవ వేడుకలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవనం చుట్టూ రూ 5 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినందుకు విశ్రాంత ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు. ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో తాను కూడా ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకున్న తరుణంలో ఉపాధ్యాయ వృత్తితో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వారితో చర్చించారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఉపాధ్యాయులు సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉంటారని విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన అనుభవం సమాజానికి ఎంతో విలువైనదని పేర్కొన్నారు పదవీ విరమణ తర్వాత తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని క్రమబద్ధమైన జీవన విధానాన్ని పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా తమ అనుభవాలను యువతకు విద్యార్థులకు పంచుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గౌరవప్రదమైన వయసులో కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. విశ్రాంత ఉపాధ్యాయుల సంక్షేమం వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు విశ్రాంత ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘాలను అణిచివేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి.. రాజీనామాకు డిమాండ్

గన్నేరువరం : కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి నుండి గన్నేరువరం మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు వరకు డబుల్ నిర్మాణం పూర్తి చేయాలని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి లేకపోయినా యువజన సంఘాలు అనుకున్న సమయానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజల మద్దతుతో నిరాహార దీక్ష చేపట్టిన స్థలానికి చేరుకోగా కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వారిని బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. ఈ క్రమంలో పోలీసులకు, యువజన సంఘం నాయకులకు మధ్య పెనుగులాట జరిగింది. పలువురు యువజన సంఘాల నాయకులకు గాయాలయ్యాయి. అరెస్టు చేసి వారిని తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. యువజన సంఘాల నాయకులకు మద్దతు తెలపడానికి వచ్చిన ప్రజలు శాంతియుతంగా రోడ్డు కోసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం ఏంటని, రోడ్డు పరిస్థితి ఎలా ఉందో అధికారులకు తెలియదని మండల ప్రజలు పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల అధ్యక్షుడు కాలువ నాగరాజు, మాజీ జెడ్పిటిసి మాడుగుల రవీందర్, రెడ్డి,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారంలోకి వచ్చిన 1000 రోజులు పూర్తయినా కంకర రోడ్డు వైపు కన్నెత్తి ఎందుకు చూడడం లేదని ప్రశ్నించారు. అధికారం కోసం నాడు యువజన సంఘాలతో కలిసి ధర్నాలు చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నేడు యువజన సంఘాలను అణిచివేస్తున్నారని మండిపడ్డారు.

డబుల్ రోడ్డు కోసం నినదించిన వారిపై అక్రమ కేసులు..

ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఉద్యమాన్ని ఆపలేరని హితవు పలికారు. ఎమ్మెల్యే కవ్వంపల్లికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి యువజన సంఘాలతో కలిసి నిరాహార దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ రోడ్డు కోసం నినదించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యువజన సంఘాలకు పోటీగా కాంగ్రెస్ నాయకులు ఓ ర్యాలీ అదే రోజు చేయడం ఏంటని ప్రశ్నించారు. నిరాహార దీక్ష చేపడతామని పోలీస్ శాఖను అనుమతులు అడుగుతే అధికార బలంతో అనుమతులు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. గన్నేరువరం మండలంలో జరుగుతున్న అరాచకాన్ని మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. రోడ్డు వేయడం చేతగాని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసనలను విజయవంతం చేయాలి.. మాజీ మంత్రి పువ్వాడ పిలుపు

బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పువ్వాడ వెల్లడించారు.కార్యనిర్వాహక ప్రభుత్వ సేవలను తెలుసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, పరిపాలనలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రజలను చైతన్యపరిచేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కీ బాత్ (మోడీ మనసులో మాట)137 వ ఎపిసోడ్.

నేలకొండపల్లి ఆగస్టు 30 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో 268 వ పోలింగ్ బూత్ లో స్థానిక గ్రామ సభ్యులతో భారతీయ జనతా పార్టీ నాయకులు పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్, జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు షరీఫ్ దీన్, మండల నాయకులు జడ మన్మధరావు, వెలిగేటి గిరి, వెలిగేటి వెంకటేష్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు నున్నా నాగేశ్వరావు అనిల్ కుమార్ మరి కొంతమంది గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.

కామేపల్లి హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు కు సిహెచ్ఓ గా పదోన్నతి.

కామేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్ ఈ ఓ గా పనిచేస్తున్న కారు పోతుల వెంకటేశ్వర్లు కు సి హెచ్ ఓ గా ఆదివారం పదోన్నతి లభించింది. గత 25 నెలలుగా వెంకటేశ్వర్లు పి. హెచ్.సి కేంద్రంగా మండలంలో బాధ్యతయు తంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారు. సీనియార్టీ ఆధారంగా వెంకటేశ్వర్లకు మహబూబాబాద్ జిల్లా ఉగ్గంపల్లి పి.హెచ్.సి సిహెచ్ఓ గా పదోన్నతి లభించింది. దీంతో సోమవారం ఆయన ఇక్కడ రిలీవ్ కానున్నారు. హెచ్ ఇ వో వెంకటేశ్వర్లకు సిహెచ్ఓ గా పదోన్నతి లభించడం పట్ల డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రంజిత్ కుమార్, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మండల వాసులు,అధికారులు, ఉద్యోగులు, రోగులు హర్షం వ్యక్తం చేశారు. వారి సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.

చల్లా కిరణ్ కీర్తన దంపతుల కుమారుడు వైభవ్ ను ఆశీర్వదించిన మల్లెంపాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్ పోట్ల వీరేందర్, రాయల వీరన్న.

కామేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో చల్లా కిరణ్ –కీర్తన దంపతుల కుమారు డు చిరంజీవి వైభవ్ అన్న ప్రాసన వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఖమ్మం కార్పొరేటర్ పోట్ల వీరేందర్, మాజీ ఎంపీటీసీ ధారావత్ కోటియా నాయక్, మాజీ ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు సిహెచ్ రవి, కే.రామారావు, రాయల వీరన్న,చల్లా కోటేశ్వరరావు పాల్గొని వైభవ్ ను ఆశీర్వదించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జాస్తిపల్లి సర్పంచ్ నాగమణి, గ్రామస్తులు.

కామేపల్లి ఆగస్టు 30 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి మండలం ముచ్చర్ల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో బత్తుల ప్రభాకర్ జ్యోతి దంపతుల కుమార్తె త్రివేణి చిన్ని కృష్ణ వివాహ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలో జాస్తిపల్లి సర్పంచ్ దారావత్ నాగ మణి, కామేపల్లి మండల ఆర్ఎంపిల సంఘం కార్యవర్గ సభ్యులు మనోజ్, టిడిపి మండల ఉపాధ్యక్షులు ఆముదాల నాగయ్య, సంఘ బాధ్యులు చల్లా రవి, బీసీ కాలనీ వడ్డెర సంఘం ప్రతినిధి రాయల వీరన్న పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం రక్త పరీక్షలు నిర్వహించిన లయన్స్ క్లబ్.

కొత్తగూడెం ఆగస్టు 30 మీ వార్త ఆర్ సి: ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్క వ్యక్తి జాగ్రత్త పాటించాలని చాలామంది ఆర్థిక ఇబ్బందులతో వైద్య పరీక్షలు చేయించు కోలేకపోతున్న వారికి లయన్స్ క్లబ్ కొత్తగూడెం మిలినియం ఆధ్వర్యంలో రామవరం లోని క్లబ్ ఆవరణలో షుగర్ వ్యాధి నిర్ధారణ కేంద్ర ప్రారంభ కార్యక్రమం లయన్ వేంకటపుల్లయ్య ఆర్, టీ,ఏ,చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షులు లయన్ బాబురావు దోతి అధ్యక్షతన, సెక్రెటరీ లయన్, నగేష్ పగడాల పర్యవేక్షణ లో జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్ గుబ్బల వాసు, బ్లూమూన్ వెంకటేశ్వర్లు, బి. రాజేష్, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

త్వరలో అంతర్జాతీయ మార్కెట్లోకి లలితా జువెలరీ

దక్షిణాది రాష్ట్రాల్లో కొత్తగా 110 స్టోర్లు

తొలి పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) పూర్తి చేసుకున్న ఆభరణాల విక్రయ సంస్థ లలితా జువెలరీ మార్ట్ లిమిటెడ్ వ్యాపార విస్తరణపై పూర్తి స్పష్టతతో ముందుకు సాగుతోందని సంస్థ సీఎండీ ఎం.కిరణ్ కుమార్ తెలిపారు. శనివారమిక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల్లో రిటెయిల్ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించడంతోపాటు, అంతర్జాతీయ మార్కెట్లోకి ప్రవేశించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రస్తుతం తమకు 64 షోరూములున్నాయని, వీటికి అదనంగా మరో 110 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 2027 మార్చి నాటికి కనీసం 10 స్టోర్లకు పైగా ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. దక్షిణాదిలో 175 షోరూములకు చేరుకోగానే ఉత్తర భారత్‌కు విస్తరిస్తామని వెల్లడించారు. ఇందులో తొలుత మహారాష్ట్ర, ఆ తర్వాత ఉత్తరప్రదేశ్, దిల్లీ మార్కెట్లు ఉంటాయన్నారు.

మలేషియా, సింగపూర్‌లో..: వచ్చే 2-3 నెలల్లో మలేషియాలో షోరూమును ప్రారంభించ బోతున్నట్లు కిరణ్ కుమార్ వెల్లడించారు. ఆ తర్వాత సింగపూర్ మార్కెట్లోకి అడుగుపెడ తామని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఉన్న భారతీయ, ఆసియా వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను, అత్యుత్తమ ధరకే అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.

విక్రయాలు పెంచుకుంటూ...: అధిక లాభాలు ఆశించకుండా, తక్కువ లాభంతో ఎక్కువ విక్రయాలు సాధించడమే సంస్థ ప్రధాన వ్యూహమని ఆయన వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో 58 షోరూముల ద్వారా రూ.25,000 కోట్ల మొత్తం ఆదాయం, రూ.1,000 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో స్టోర్ల సంఖ్య పెరిగిన కొద్దీ విక్రయాల విలువ మరింత వృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమకు 9 లేదా 14 క్యారెట్ల బంగారం విక్రయించే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. 22 క్యారెట్ల పసిడి ఆభరణాలనే విక్రయిస్తామన్నారు. తమ వద్దకు వస్తున్నవారిలో 60% పాత బంగారం మార్చిడి చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

పసిడి ధరలపై..: 'నేను వ్యాపారం మొదలుపెట్టినప్పుడు గ్రాము రూ.280 ఉండేది. కరోనా సమయంలో కిలో బంగారం రూ.48 లక్షలకు చేరింది. ఇప్పుడు దాదాపు రూ.1.63 కోట్ల దరిదాపుల్లో ఉంది. బంగారం ధర ఎప్పుడూ వృద్ధి దశలోనే ఉంటుంది. కాబట్టి, పసిడిని అత్యంత సురక్షితమైన సాధనంగా చూడాల'ని ఆయన సూచించారు.

మరింత మందికి ఈపీఎఫ్.. అక్టోబర్ 31 వరకు 'ప్రత్యేక' ఛాన్స్

ప్రైవేటు రంగ ఉద్యోగులకు ఉపయోగపడే కీలక నిర్ణయాన్ని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తీసుకుంది. ఇంతకాలం అర్హత ఉన్నప్పటికీ ఈపీఎఫ్ పరిధిలోకి రాని ఉద్యోగులను నమోదు చేసేందుకు 'ఎంప్లాయీస్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెయిన్ 2026'ను ప్రారంభించింది. గతంలో మిగిలిపోయిన నమోదు, కాంప్లయన్స్ లోపాలను సరిదిద్దడంతోపాటు మరింత మంది ఉద్యోగులకు పీఎఫ్, పెన్షన్, బీమా వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

అక్టోబర్ 31 వరకు అవకాశం

కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ 2026 జూన్ 29న జుజుజ-2026ను నోటిఫై చేసింది. ఈ ప్రత్యేక ప్రచారం జూలై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ఉద్యోగుల నమోదు కోసం అక్టోబర్ 31 వరకు అవకాశం ఉంది. వివిధ సంస్థల్లో 2009 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 మధ్య కాలంలో పనిచేసినా, అర్హత ఉన్నప్పటికీ గతంలో జూఖీలో నమోదు కాని ఉద్యోగులను ఈ పథకం కింద చేర్చవచ్చు. అయితే డిక్లరేషన్ సమయంలో సంబంధిత ఉద్యోగి అదే సంస్థలో ఉద్యోగంలో కొనసాగుతూ ఉండాలి.

యజమానులకు ప్రత్యేక వెసులుబాటు

గతంలో ఉద్యోగుల నుంచి పీఎఫ్ వాటా మినహాయించకపోయిన సందర్భాల్లో, జుజుజ-2026 కింద ప్రకటించిన ఉద్యోగులకు ఉద్యోగి వాటా చెల్లింపు నుంచి మినహాయింపు కల్పించారు. అయితే యజమాని తన వాటాతోపాటు వర్తించే వడ్డీ, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా విధించే నష్టపరిహారానికి బదులుగా ఈ ప్రచారం కింద ఒక్కో సంస్థకు రూ.100 లంప్‌సమ్ డ్యామేజెస్ నిబంధనను తీసుకొచ్చారు.

ఎవరికి వర్తిస్తుంది?

ఈ ప్రచారం ప్రధానంగా గతంలో ఈపీఎఫ్ కవరేజీకి దూరమైన అర్హత కలిగిన ఉద్యోగుల కోసం ఉద్దేశించినది. ఈపీఎఫ్ పరిధిలో ఉన్న లేదా ఈపీఎఫ్ చట్టం/సామాజిక భద్రతా కోడ్ కింద కవరేజీకి వచ్చే సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. యజమానులు తమ పాత ఉద్యోగ, వేతన రికార్డులను పరిశీలించి అర్హులైన ఉద్యోగులు ఎవరైనా నమోదు కాకుండా మిగిలిపోయారా అనేది గుర్తించాలని ఈపీఎఫ్‌వో సూచించింది.

ఆన్‌లైన్‌లోనే నమోదు

జుజుజ-2026 కింద నమోదు ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ప్రకటించిన ఉద్యోగులకు ఉమాంగ్ యాప్ ద్వారా ఫేస్ ఆథెంటికేషన్ ఆధారంగా ఖూచీ జనరేషన్, అనంతరం జుజ= ద్వారా సంబంధిత పీఎఫ్ కాంట్రిబ్యూషన్ల చెల్లింపు వంటి విధానాలను ఈపీఎఫ్‌వో పేర్కొంది. దీంతో గతంలో నమోదు కాని ఉద్యోగులను అధికారిక సామాజిక భద్రతా వ్యవస్థలోకి తీసుకురావడంతోపాటు రికార్డుల్లో పారదర్శకత పెరగనుంది.

ఉద్యోగులకు ప్రయోజనం ఏంటి?

ఈపీఎఫ్‌లో నమోదు కావడం ద్వారా అర్హత కలిగిన ఉద్యోగులకు భవిష్య నిధి మాత్రమే కాకుండా సంబంధిత పెన్షన్, ఉద్యోగి డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయి. అదే సమయంలో సంస్థల గత కాంప్లయన్స్ లోపాలను క్రమబద్ధీకరించేందుకు కూడా ఈ ప్రత్యేక విండో ఉపయోగపడుతుంది.

సెప్టెంబర్ నెలలో 14 రోజుల పాటు బ్యాంకులు బంద్..

బ్యాంకింగ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. ఆగస్ట్ నెల ముగిసి సెప్టెంబర్ నెల రాబోతుంది. దీంతో బ్యాంక్ సెలవులు కూడా మారుతున్నాయి. కొత్త నెలలో బ్యాంకులు ఏయే రోజుల్లో మూతపడతాయనేది తెలుసుకోవడం ముఖ్యం. దీని వల్ల ముందుగానే బ్యాంక్ లావాదేవీలను ప్లాన్ చేసుకోవచ్చు. సెప్టెంబర్‌లో తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బ్యాంక్ సంఘాలు సమ్మెకు దిగుతున్నాయి. ఈ మేరకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా సమ్మెకు దిగుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఐదు రోజుల వర్కింగ్ డేస్ అమలు చేయడంతో పెన్షన్లలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళనలు చేపట్టనున్నారు. దీంతో ఆ రోజు కూడా బ్యాంకులు మూతపడే అవకాశముంది. ఇక సెప్టెంబర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి, వినాయక చవితి లాంటి అనేక పండుగలు వచ్చాయి. ఈ కారణంతో బ్యాంకులు ఎక్కువ రోజుల పాటు మూతపడనున్నాయి.

సెప్టెంబర్‌లో బ్యాంక్ సెలవులు ఇవే..

-సెప్టెంబర్ 4న శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులు మూతపడనున్నాయి. ఏపీ, తెలంగాణలో కూడా బంద్ కానున్నాయిః

-సెప్టెంబర్ 6న ఆదివారం సందర్భంగా సాధారణ సెలవు

సెప్టెంబర్ 11న బ్యాంక్ ఉద్యోగుల సమ్మె కారణంగా బ్యాంక్ సేవల్లో అంతరాయం

-సెప్టెంబర్ 12న రెండో శనివారం కావడంతో బ్యాంకులు ఉండవు

-సెప్టెంబర్ 13న ఆదివారం బ్యాంకులు పనిచేయవు

-సెప్టెంబర్ 14న వినాయక చవితి సందర్భంగా బ్యాంకులకు సెలవు దినం

-సెప్టెంబర్ 15న గణేశ్ చతుర్థి రెండో రోజు సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో బ్యాంకులు ఉండవు

-సెప్టెంబర్ 20న ఆదివారం రోజున బ్యాంకులకు సాధారణ సెలవు

-సెప్టెంబర్ 21న సోమవారం శ్రీమంత శంకర్ దేవ్ జన్మదినం సందర్భంగా భువనేశ్వర్, తిరువనంతపురంలో బ్యాంకులు బంద్ అవుతాయి

-సెప్టెంబర్ 26 నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులు బంద్

-సెప్టెంబర్ 27 ఆదివారం బ్యాంకులు ఉండవు

బ్యాంక్ సెలవుల్లో మార్పులు

అయితే బ్యాంక్ సెలవులు అనేది రాష్ట్రం, ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. కొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పండుగలు ఉంటాయి. దీంతో ఒక ప్రాంతంలో సెలవు ఉంటే.. మరొక ప్రాంతంలో సెలవు వర్తించదు. దీంతో మీరు బ్యాంక్‌కు వెళ్లాలనుకున్నప్పుడు ఒకసారి బ్రాంచ్ సిబ్బందిని సంప్రదించి కన్ఫార్మేషన్ తీసుకోవడం మంచిది. అయితే బ్యాంకులు మూతపడితే కేవలం బ్యాంక్ సంబంధిత కార్యకలాపాలు మాత్రమే నిలిచిపోతాయి. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా యథావిధిగా కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చు. కేవలం చెక్కుల క్లియరెన్స్ సేవలు వంటి నిలిచిపోతాయని చెప్పవచ్చు.

లార్డ్స్‌లో అబ్బాస్ పాంచ్ పటాకా.. పాకిస్థాన్ బ్యాటర్లు అద్భుతం చేసేనా..!

లార్డ్స్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆలౌటైంది. పాకిస్థాన్ పేసర్ మొహమ్మద్ అబ్బాస్(5-57) ఐదు వికెట్లతో చెలరేగగా.. ఆతిథ్య జట్టు నాలుగోరోజు తొలి సెషన్‌లోనే కుప్పకూలింది. డాన్ లారెన్స్(54) అర్ధ శతకంతో, హ్యారీ బ్రూక్(34) మాత్రమే రాణించారు. పాకిస్థాన్‌కు 389 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన జో రూట్ సేన.. సిరీస్‌ను వైట్‌వాష్ చేయాలనే పట్టుదలతో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసిన పాక్ బ్యాటర్లు.. పటిష్టమైన పేస్ దళాన్ని ఎదుర్కొని ఓటమిని తప్పిస్తారా? అనేది ఆసక్తి రేపుతోంది. రసవత్తరంగా సాగుతున్న లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ ఆలౌటైంది. నాలుగో రోజు జహీర్ అబ్బాస్(5-57) విజృంభణతో లోయర్ ఆర్డర్ తోకముడవగా ఆతిథ్య జట్టు 208 పరుగులకే ఆలౌటైంది. ఓలీ రాబిన్సన్(8)ను పెవిలియన్ పంపిన అబ్బాస్ లార్డ్స్‌లో ఐదువికెట్ల ప్రదర్శన చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగుల ఆధిక్యంతో ఆట కొనసాగించిన ఇంగ్లండ్‌ను పాక్ పేసర్లు అద్భుతంగా కట్టడి చేశారు. అబ్బాస్, ఖుర్రం, మొహమ్మద్ అలీ()లు వరసగా వికెట్లు తీసి పాక్‌ను పోటీలోకి తెచ్చారు. అయితే.. హ్యారీ బ్రూక్(34), డాన్ లారెన్స్(54)లు పట్టుదలగా ఆడారు. పునరాగమనం సిరీస్‌లో ఆకట్టుకున్న లారెన్స్ అర్ధ శతకంతో ఇంగ్లండ్ ఆధిక్యాన్ని పెంచుతూ పోయాడు. క్రీజులో పాతుకుపోయిన అతడిని బౌల్డ్ చేసిన అబ్బాస్ ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. చివరి బ్యాటరైన ఓలీ రాబిన్సన్(8) వికెట్టూ తీసి.. లార్డ్స్‌తో చిరస్మరణీయ ప్రదర్శనతో రికార్డు సాధించాడీ పాక్ పేసర్. 389 పరుగుల ఛేదనలో పాక్ బ్యాటర్లు నిలబడడంపై ఆ జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి

కౌంటీల్లో భారత పేస్ అస్త్రం.. స్వదేశానికి తిరిగి వచ్చేది అప్పుడే..!

రంజీ ట్రోఫీలో సంచలన ప్రదర్శనతో భారత జెర్సీ ధరించిన అకీబ్ నబీ విదేశాల్లో సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. టెస్టుల్లో మరింత బౌలింగ్ అనుభవం కోసం ఇంగ్లండ్‌కు వెళ్లిన అతడు అక్కడ కౌంటీ ఛాంపియన్‌షిప్ లో ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. మూడు కౌంటీ మ్యాచుల్లో ఆడనున్న ఈ స్పీడ్‌స్టర్.. సర్రే జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. అనంతరం.. సెప్టెంబర్‌లో మూడో వారంలో నబీ స్వదేశానికి తిరిగి రానున్నాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్(ఔజ 2025-27)లో కీలకమైన న్యూజిలాండ్ పర్యటనలో యువ పేసర్ అకీబ్ నబీని అస్త్రంగా ప్రయోగించాలనుకుంటోంది భారత జట్టు. అందుకని.. కివీస్ సిరీస్‌ను దృష్టిలో పెట్టుకొని అతడిని ఇంగ్లండ్‌లో కౌంటీలు ఆడేందుకు పంపింది బీసీసీఐ. టెస్టు బౌలర్‌గా నబీ మరింత రాటుదేలడం కోసం, ఇంగ్లండ్ పరిస్థితుల్లో అతడి స్వింగ్ నైపుణ్యాన్ని పరీక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకుంది బీసీసీఐ.

సెప్టెంబర్ 2న అరంగేట్రం

దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ స్క్వాడ్ నుంచి వైదొలిగిన నబీ.. యూకే వీసాతో ఇంగ్లండ్ చేరుకున్నాడు. అక్కడ సర్రే జట్టు తరఫున మూడు కౌంటీ మ్యాచ్‌లు ఆడనున్నాడీ బారాముల్లా ఎక్స్‌ప్రెస్. సెప్టెంబర్ 2వ తేదీన యార్క్‌షైర్ జట్టును సర్రే ఢీకొట్టనుంది. ఈ మ్యాచ్‌తో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నబీ అరంగేట్రం చేయనున్నాడు. అనంతరం సెప్టెంబర్ 8న సస్సెక్స్ జట్టుతో, సెప్టెంబర్ 15న గ్లమోర్గాన్ జట్టుతో సర్రే తలపడనుంది. ఈ మూడు మ్యాచులు పూర్తయ్యాక పుదుచ్చేరిలో సెప్టెంబర్ 22న ఆస్ట్రేలియా ఏతో మ్యాచ్ కోసం నబీ భారత్‌కు రానున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 43 మ్యాచుల్లోనే 162 వికెట్లు తీసిన ఈ పేస్‌గన్.. రాబోయే రోజుల్లో టీమిండియా బౌలింగ్ దళంలో కీలకం కానున్నాడు.

స్పోర్ట్స్

15 ఏళ్లకే కెప్టెన్సీ.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన వైభవ్..!

పదిహేనేళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ మరో ఘనత సాధించాడు. అత్యంత పిన్నవయస్కుడిగా పలు రికార్డులు నెలకొల్పిన వైభవ్.. ఈసారి కెప్టెన్సీ చేపట్టాడు. దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ లో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికైన ఈ కుర్రాడు.. సెమీఫైనల్లో సారథిగా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ గాయపడడంతో.. డిప్యూటీ అయిన వైభవ్ ఈస్ట్ జోన్ పగ్గాలు అందుకున్నాడు. తద్వారా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతి చిన్నవయస్కుడైన సారథిగా చరిత్ర సృష్టించాడీ డాషింగ్ ఓపెనర్. విధ్వంసక ఆటకు కేరాఫైన వైభవ్ పదిహేనేళ్లకే కెప్టెన్‌గా జట్టును నడిపించాడు. 2024లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. రెండేళ్లకే సారథిగా అవకాశం దక్కించుకున్నాడు. దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఉన్న అతడు.. ఆదివారం సౌత్ జోన్‌తో సెమీఫైనల్ మ్యాచ్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ చేతికి గాయమవ్వడంతో అతడు మైదానం వీడగా.. వైభవ్ బాధ్యతలు తీసుకున్నాడు. తనకంటే రెండింతలు వయసులో పెద్దవారైనా మహమ్మద్ షమీ, అభిమన్యు ఈశ్వరన్, ముకేశ్ కుమార్‌లకు 15 ఏళ్ల వైభవ్ నాయకత్వం వహించడం విశేషం.

రివ్యూ హిట్టే..

మొదటిసారి దులీప్ ట్రోఫీ ఆడుతున్న వైభవ్ నాయకుడిగా తొలి మ్యాచ్‌లోనే బౌలింగ్, ఫీల్డింగ్ మార్పులతో ఆకట్టుకున్నాడు. ముకేష్ కుమార్ ఓవర్లో ఆర్యన్ జుయల్ ఆడిన బంతి..ఎడ్జ్ తీసుకోగా వికెట్ ఒడుపుగా అందుకున్నాడు. అయితే.. అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. తటపటాయిస్తూనే రివ్యూ తీసుకొని విజయవంతమయ్యాడు వైభవ్. దాంతో, తొలి రోజే సెంట్రల్ జోన్ జట్టు 266 పరుగులకే ఆలౌటైంది. రింకూ సింగ్(60), అర్యన్ జుయల్(46)లు మాత్రమే పర్వాలేదనిపించారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో అభిజిత్(3-38), ముకేశ్ కుమార్(3-56)లు మూడేసి వికెట్లు తీయగా.. షమీ, ఖురేషిలు రెండేసి వికెట్లతో రాణించారు. ఐపీఎల్‌లో రికార్డు శతకాలతో జాతీయ జట్టులోకి వచ్చిన వైభవ్ జింబాబ్వే పర్యటనలో మెరిశాడు. ఇప్పుడు దేశవాళీలోనూ అదరగొడుతున్నాడీ కుర్ర సంచలనం. ప్రతిసారి తుఫాన్ ఇన్నింగ్స్‌లతో వార్తల్లో నిలిచే వైభవ్ ఈసారి బంతితో మ్యాజిక్ చేశాడు. ఎడమ చేతివాటం స్పిన్నరైన అతడు.. నార్త్ ఈస్ట్ జోన్‌పై నాలుగు బంతుల్లోనే రెండు వికెట్లతో ఔరా అనిపించాడు. బ్యాటుతో 8 పరుగులే చేసినా ఆ రెండు వికెట్లతో ఈస్ట్ జోన్ సెమీస్ చేరడంలో తనవంతు పాత్ర పోషించిన అతడు.. తాను బౌలింగ్ చేస్తాననే విషయం కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదని చెప్పాడు. నార్త్ ఈస్ట్ జోన్ జట్టుపై నాలుగు బంతుల్లోనే 2 వికెట్లు తీసి ఆశ్చర్యపరిచాడు. తమ జట్టు సెమీస్ చేరడంలో కీలకమైన అతడు 'నేనూ వికెట్లు తీయగలను అని మా కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదు' అని పేర్కొన్నాడీ యువ సంచలనం. ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ 210 పరుగులతో గెలుపొంది సెమీస్‌కు దూసుకెళ్లింది.